# అనుబంధపు పాఠాలు

# ప్రకటన గ్రంథంలో దేవుని రక్షణ సంకల్పం

ప్రకటన గ్రంథం క్రైస్తవులను ప్రోత్సహించడానికే గాని, ప్రజలు ఎలా క్రైస్తవులు కావాలి అని చెప్పడానికి వ్రాయబడింది కాదు. కాకపోయినా, క్రీస్తు రాకడకొరకు సిద్ధపడేలా జనులను ప్రోత్సహిస్తుండగా, ప్రభువుకు లోబడాలనే గ్రంథములోని ప్రాథమిక సూత్రాలను ఉపయోగించుకోవచ్చు.

సువార్తకు ప్రాముఖ్యమైనది క్రీస్తు మరణం. ఇది ప్రకటనలో నొక్కి చెప్పబడింది. ఆయన "మనలను ప్రేమించి తన రక్తమువలన మనలను మన పాపములనుండి విడిపించాడు" (1:5బి). "ప్రతి వంశములోను ఆయా భాషలు మాటలాడువారిలోను, ప్రతి ప్రజలోను ప్రతి జనములోను" ఆయన తన రక్తముతో దేవుని కొరకు మనుష్యులను కొన్నాడు (5:9బి). (7:14; 11:8; 12:11 చూడు.)

క్రైస్తవులుగాని క్రైస్తవేతరులుగాని, "నమ్మికయుంచి లోబడు" అనే మాటల్లో ప్రభువుకు మనం చూపవలసిన విధేయత సంగ్రహంగా చెప్పబడింది. "దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసునుగూర్చి సాక్ష్యమిచ్చుచు" నుండువారని దేవుని ప్రజలు ప్రకటనలో వర్ణింపబడ్డారు (12:17బి). "దేవుని ఆజ్ఞలను యేసునుగూర్చిన విశ్వాసమును గైకొనుచున్న"వారు జయించువారు (14:12; 2:13, 19లను కూడ చూడు).

ప్రకటనలో, దూరస్థుడైన పాపికి రక్షణ అనే పదాలు చెప్పబడినవి గాక ముందుగా ఊహించబడినవైయున్నాయి. ప్రజలందరు – దారి తప్పిన క్రైస్తవులేగాని దూరస్థులైన పాపులే గాని – మారుమనస్సు పొందవలసియుంటుంది (2:5, 16, 21, 22; 3:3, 19; 9:20, 21; 16:9, 11). నమ్మకమైనవారి పేర్లను క్రీస్తు ఒప్పుకుంటారు (3:5), అది ఆయనను ఒప్పుకొనడంతో సంబంధం కలిగియుంది (మత్తయి 10:32, 33). గొర్రె పిల్ల రక్తముతో తమ వస్త్రములు ఉదుకుకొనువారిని గూర్చిన రిఫరెన్సు ఉంది (7:14; 22:14), ఇది మనకు అపొ. 22:16బిని జ్ఞాపకం చేస్తుంది; "లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను *కడిగివేసికొనుము*" (ఒత్తి పలకడం నాది).

ఒకసారి నీవు బాప్తిస్మం పొందావంటే, అది ఏమైనా సరే, ప్రభువుకు నమ్మకంగా ఉండు అనేది ప్రకటన నొక్కి చెప్పేది. "మరణమువరకు నమ్మకముగా ఉండుము నేను నీకు జీవకిరీటమిచ్చెదను" (2:10బి; 2:13; 17:14లను కూడ చూడు).

ప్రభువును వెంబడించునట్లు యితర జనులను నీవు ప్రోత్సహించుచుండగా, ప్రకటన గ్రంథం యొక్క అద్భుతమైన ఆహ్వానాన్ని నీవు వారితో పంచుకోవచ్చు:

> ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము (3:20).
>
> **ఆత్మయు** పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు; వినువాడును రమ్ము అని చెప్పవలెను; దప్పి గొనినవానిని రానిమ్ము; ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము (22:17; 2:7, 11, 17, 26–28; 3:5, 12, 21 లను కూడ చూడు).

# ఏడు సంఘములకు క్రీస్తు ప్రభువు సందేశాలు

| | ఎఫెసు | స్ముర్న | పెర్గము | తుయతైర | సార్దీస్ | ఫిలదెల్ఫియ | లవొదికయ |
|---|---|---|---|---|---|---|---|
| శుభవచనం | 2:1 | 2:8 | 2:12 | 2:18 | 3:1 | 3:7 | 3:14 |
| క్రీస్తు వర్ణన | 2:1 | 2:8 | 2:12 | 2:18 | 3:1 | 3:7 | 3:14 |
| మెప్పు | 2:2, 3, 6 | 2:9, 10 | 2:13 | 2:19 | | 3:8–10 | |
| తప్పు మోపు | 2:4 | | 2:14, 15 | 2:20–23 | 3:1, 2 | | 3:15, 17 |
| హెచ్చరిక, భయపెట్టు | 2:5 | | 2:16 | 2:21–25 | 3:2, 3 | | 3:16, 18, 19 |
| హెచ్చరిక | 2:7 | 2:11 | 2:17 | 2:29 | 3:6 | 3:11, 13 | 3:22 |
| వాగ్దానం | 2:7 | 2:11 | 2:17 | 2:26–28 | 3:5 | 3:10, 12 | 3:20, 21 |